విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



బడి బయట వున్న వారిని బడికి తీసుకొచ్చేందకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బడి బయట వున్నవారిని తిరిగి బడికి తీసుకు రావడంలో గ్రామాలలోని ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు. విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలోని హై స్కూల్ లో నాడు నేడు,మధ్యాహ్న భోజనం, గ్రాస్ ఎన్రోల్ మెంట్ రేషియో, మరుగు దొడ్లు తదితర వాటిని కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు.బడి బయట ఉన్నవారిని బడిలో చేర్చడం ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల బాధ్యత అని, విద్య ప్రాధాన్యత ను గుర్తించి,బాధ్యతా యుతంగా పని చేయాలన్నారు.స్కూల్ లో మరుగు దొడ్లు ను పరిశీలించారు. మరుగు దొడ్లు వద్ద నీరు లీక్అవడంతో, పిచిమొక్కలతో అపరి శుభ్రంగా వుండడంతో పరిశుభ్రం చేయించాలని, మరుగు దొడ్ల వద్ద నీరు లీక్ కాకుండా వెంటనే రిపేర్ చేయించాలనీ ఆదేశించారు. స్కూల్ లో ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారు,ఎంత మంది హాజరవుతున్నారు .ఎంతమంది స్కూల్ కు రావటం లేదని ప్రశ్నించారు. 9 వ తరగతి క్లాస్ రూం సందర్శించారు పిల్లలు టాబ్లు తీసుకు రాకపోవడం , షూస్ వేసుకురాకపోవడం గమనించారు. పిల్లలందరూ ప్రతిరోజూ టాబ్స్ పాటశాల కు తీసుకువచ్చే విధంగానూ, ప్రభుత్వం ఇచ్చిన కిట్ లో ఇచ్చినవన్ని క్లాస్ కు తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందరికీ కిట్స్ ఇచ్చామని %ఎవీ% తెలిపారు .వాలంటీర్లు వద్ద వున్న యాప్ లలో బడి లో వున్న, మానిన వారి వివరాలు తెలుసు కున్నారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.ఈ కార్య్రక్రమం లో డిఇవో గంగా భవాని సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, చెంచు రామయ్య, పాల్గొన్నారు. అంతకు ముందు పార్లపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు ,సర్టిఫికేట్లు జగనన్న సురక్ష కాంపైన్ లో అందజేయడం జరుగు తున్నదన్నారు. ఈ గ్రామంలో 500 పైగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధు లు, అధికారులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య కళేబరాలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 20వ వార్డు కచ్చేరిమిట్ట, శాంతినగర్ లో నిత్యం కళేబరాలు దర్శనమిస్తున్నాయి. పక్కనే ఉన్న మందాటి చెరువు లో ఉన్న సమాధుల నుండి ప్రతిరోజు కుక్కలు సమాదులలో నుండి కళేబరాలను బయటకు తీసి జనావాసాల మధ్యకు తీసుకురావడం వల్ల అక్కడ నివసించే ప్రజలు, పిల్లలు తీవ్ర భయాం దోళనలకు గురవుతున్నారు. అధికారులు దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి పరిస్థితులు మరలా పునరావృతం కాకుండా చూడాలని ఇక్కడ నివసించే ప్రజలు వేడుకొంటున్నారు.

ట్రిపుల్ ఐటీకి అభినయ ఎంపిక

విశాలాంధ్ర -వరికుంటపాడు మండలంలోని విరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పోలిపోయిన అభినయ తండ్రి నరసింహులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 కి 559 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మెరుగైన మార్కులు సాధించినందువల్ల ఇడుపులపాయలోని త్రిబుల్ ఐటీ కి అభినయ ఎంపికయింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు అభినయ ను అభినందించారు.

ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరం వాస్తవ్యులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ఆదరణ కేంద్రం కి, రూ15వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు కాంద్ర సతీష్ నాయుడు యువనేస్తం టీం చేతుల మీదుగా వితరణ గా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు మాట్లాడు తూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయటం ప్రశంసనీ యమన్నారు. రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేయడం సామాన్యమైన విసయంకాదని సతీష్ నాయుడు లాంటి వారు సమాజానికి అవసరం అన్నారు. సతీష్ ప్రతినెలా 1వ తేది తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,పీట్ల ప్రత్యూష్, యువ నేస్తం సభ్యులు పాల్గొన్నారు.

సిద్ధవరంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని సిద్ధవరం వెంకటేశ్వర పాలెంలో గురువారం బోగోలు మండల తహశీల్దారు పసుపులేటి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 749 గృహాలకు గాను 663 గృహాలు సర్వే నిర్వహించి అవసరమైన 682 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందించారు. వివిధ సంక్షేమ పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలు ఏవిధంగా తెచ్చుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటివద్దకే ఆయాపత్రాలు అందజేయడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వెంగమ్మ, మండల విస్తరణ అధికారి శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారి విజయలక్ష్మి, ఐసిడిఎస్ విస్తరణాధికారి కోటేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందించాలి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఇంటర్మీడియట్ విద్యార్థులకు గవర్నమెంట్ పాఠ్యపుస్తకాలు అందించలేమని ఈ ఏడాది మీరే కొనుక్కోవాలని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది దీని ఖండిస్తూ ఎస్.ఎఫ్.ఐ కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కందుకూరులోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి ఆర్ డి ఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కడ కూడా చదువుకునే పరిస్థితి లేదు లేదన్నారు గతంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలలో అత్యధిక స్ట్రెంత్తో కలకలలాడుతూ ఉండేది కానీ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేశారు ఎత్తివేయడం వల్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకునే పేద విద్యార్థులు అత్యధిక మంది డ్రాప్ అవుట్ అయ్యారని, నేడు ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేము అని చెప్పడం చాలా సిగ్గుచేటు అని పాఠ్యపుస్తకాలు లేకపోతే విద్యార్థులు ఎలా చదువుకోగలరు అని చెప్పి ఆయన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కందుకూర్ లోని ఎస్సి కాలేజీ బాలుర వసతి గృహాన్ని గత 20 సంవత్సరాలు నుండి అద్దె భవనంలోనే నడపడం రాష్ట్రానికి సిగ్గుచేటు అన్నారు .వెంటనే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని అలాగే కందుకూరు ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్కు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని అవసరమైతే అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లు ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీహర్ష కందుకూరు పట్టణ సహాయ కార్యదర్శి రాజకుమార్ ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఇశ్రాయేలు,అశోక్ మురళి,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని శివరామ సుబ్బయ్య కాలనీ, చెరువు కట్ట గిరిజన సంఘం నందు గల నిరుపేద గిరిజనులకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువా రం 100 భోజనం ప్యాకెట్లు, స్వీట్స్, అరటిపండ్లు వితరణ చేశారు. పట్టణంలోని కచ్చేరిమిట్టకు చెందిన దివంగత శిఖరం శ్రీనివాస వరప్రసాద రావు 64వ జయంతి సందర్భంగా వారి సతీమణి సుజాత, వారి కుమారులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కావలి లోక్ అదాలత్ సభ్యులు యమ్.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి ముఖ్యమైన సందర్భంగా ఏదో రూపంలో పేద ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ షాహీనా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

నూతన చరిత్రకు నాంది పలుకుతున్న లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రాష్ట్రంలో టిడిపి యువ నేత నారా లోకేష్ నిర్వహిస్తున్న యువ గళం పాదయాత్ర నూతన రాజకీయాన్ని సృష్టిస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరామ్ చెప్పారు. గురువారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15 16 తేదీలలో కందుకూరు నియోజక వర్గంలోకి యువగళం పాదయాత్ర అడుగుపెడుతున్న సంద ర్భంలో నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ దివి శివరామ్ లు పాదయాత్ర వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ, పాదయాత్ర ప్రారం భానికి ముందు అధికార పార్టీ లోకేష్ ను పలు రకాలుగా ఆరోపణలు చేసిన విషయాన్ని శివరామ్ గుర్తు చేసారు. పాదయాత్ర ద్వారా లోకేష్ ఎంతో పరిపక్వత చెందారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ భవిష్యత్తును మార్చే శక్తిని నేడు లోకేష్ సొంతం చేసుకున్నారని చెప్పారు. ఎంతో పరిణతి చెందా రని చెప్పడానికి ఆయన ఉపన్యాసలే కారణమన్నారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ఇం టూరి నాగేశ్వర రావు మాట్లా డుతూ ఈనెల 15, 16 తేదీల్లో లోకేష్ పాద యాత్ర రాళ్ళపాడు సమీపంలోకి వస్తుందన్నా రు. రాళ్లపాడు ప్రాజెక్టు జంపాల వారి పాలెం, లింగసముద్రం, వెంగళాపురం గ్రామాల వరకు పాదయాత్ర జరిపి 15వ తేదీసాయంత్రం వెంగలాపురం వద్ద రాత్రికి బస్ చేస్తారన్నారు. 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి ఒలేటివారి పాలెంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో లోకేష్ పాల్గొంటారని చెప్పారు. ఈ బహిరంగ సభకు కందుకూరు నియోజకవర్గం లోని టిడిపి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నాగేశ్వరరావు కోరారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, గోచిపాతల మోషే, నార్ని రోశయ్య, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసులు పాల్గొన్నారు.

దగదర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

- గ్రావెల్ మాఫియా పై ధ్వజమెత్తిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దగదర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సొంత పట్టా భూమినుండి గ్రావెల్ తీసుకువెళ్తున్న దళితుడిని పోలీసులు అడ్డుకోవడం, స్టేషన్ కు తీసుకువెళ్ళడం జరిగింది. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి దగదర్తి పోలిస్ స్టేషన్ ను ముట్టడించారు. గ్రావెల్ మాఫియాపై ధ్వజమెత్తారు. దళిత కులానికి చెందిన వారికి ఒక న్యాయం, వైసిపి నాయకులకు మరొక న్యాయమా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అండదండలతో నియోజకవర్గంలో రుద్రకోట, తిప్ప, సర్వాయపాలెం లలో పెద్ద ఎత్తున గ్రావెల్ తోలుకుపోతున్నా పట్టించుకోవడం లేదని, మైనింగ్ కు శాఖ కు కళ్ళు కనబడటం లేదని, రెవెన్యు శాఖ అసలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోకేష్ బాబు తో పనిలేదని, కావలి నుండి నా పై పోటీ చేసి గెలవాలని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి సవాల్ విసిరారు. ప్రజాధనానికి రక్షణ జరిగే వరకూ తాను పోరాటం చేస్తూనే ఉంటానని మాలేపాటి స్పష్టం చేశారు. కేసులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు వ్యతిరేకం కాదు: జనసేన

విశాలాంధ్ర - కావలి: రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని సంఘట నల ఆధా రంగా వాలంటీర్లు సేకరించే సమాచారం దుర్వినియోగం అవుతుందని మాత్రమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లా డారని జనసేన యువనేత సిద్దు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలా భిషేకం చేశారు. అనంతరం సిద్దు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయ కులు వాలంటీర్లను రెచ్చ గొట్టి పవన్ దిష్టి బొమ్మ లు దగ్ధం చేయించడం, చెప్పులతో కొట్టించడం చేస్తు న్నారని, అందుకే ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్నా మన్నారు. పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా దూషించిన వారందరినీ గుర్తుకు పెట్టుకుంటామని, ఎవరిని వదలమన్నారు. ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసీ నాయకులు అమ్మా శ్రీనివాస్ నాయుడు ఈ కార్యక్రమానికి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తోట శేషయ్య, బోగోలు మండల నాయకులు చంటి, చేవూరు నాయబ్, జనసేన నాయకులు మనోజ్, తోట సాయి, అల్లూరు మండల నాయకులు శివ, లివింగ్ స్టన్, మల్లి, విష్ణు, సాయి, చింటు, ప్రవీణ్, జనసైనికులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డు ఇప్పించండి సారు..

- సురక్షలో దివ్యాంగురాలి అభ్యర్థన

విశాలాంధ్ర- జలదంకి: ఆధార్ కార్డు ఇప్పించాలంటూ జగనన్న సురక్ష కార్యక్రమంలో దివ్యాంగురాలు అధికారులను వేడు కున్న సంఘటన జలంకి మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. జగనన్న సురక్ష కార్యక్రమం కమ్మవారిపాలెం సచివాలయం వద్ద అధికారులు గురువారం నిర్వహిం చారు. ఇండ్ల మమత అనే దివ్యాంగురాలు తనకు ఉన్న ఆధార్ కార్డు మొదటి భర్త చనిపోయిన క్రమంలో పోయిందని, తాను కమ్మవారిపాలెం గ్రామంలో వివాహం చేసు కున్నానని తెలిపారు. అన్ని అర్హతలు ఉండి కూడా కనీసం పింఛనకు కూడా నోచుకోలేకపోతున్నానని సర్పంచ్ సతీష్, ఎంపీడీవో శ్రీధర్ కు విన్నవించారు. స్పందించిన సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ దాదాపు 10, 12 సార్లు ఆమెకు కొత్త ఆధార్ కార్డు నమోదు కోసం సచివాలయ సిబ్బంది ప్రయత్నించారని, ఆమె పేరు మీద ఆధార్ కార్డు రావడం లేదని ఎంపీడీవోకు తెలిపారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి , తగిన చర్యలు తీసుకొని ఆమెకు ఆధార్ కార్డు వచ్చేందుకు కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. గత సంవత్సరం సిఎంఆర్ కు ధాన్యాన్ని అమ్ముకున్నామని, ఇప్పటికీ వాటికి సంబంధించిన బాడుగ నగదు అందలేదని రైతులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

జగనన్న సురక్షను సద్వినియోగంచేసుకోవాలి: ఆర్డీవో

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలంతాళ్లూరులోజరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గురువారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనసనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద వాడికి సంక్షేమ ఫలాలు అందించాలనే బృహత్తర లక్ష్యంతో 11 రకాలైన ధ్రువపత్రాలను ఎలాంటి ఖర్చులేకుండా వాలం టీర్ల ద్వారా ఇంటి వద్దకే అందజేస్తుందని ఈఅవకాశాన్ని ప్రతిఒక్క లబ్ధిదారుడు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. కార్యక్ర మంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటసుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండలస్థాయి అధికారులు, సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

లక్ష్మీ కుమారి కి నివాళులు అర్పించిన కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి సతీమణి గ్రంధి లక్ష్మీ కుమారి మృతి చెందింది. గురువారం ఆమె పార్థివ దేహానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కావ్యా కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని కోరారు.

కమ్మవారి పాలెం పంచాయతీ ఆదర్శం: ఎంపిడిఓ

విశాలాంధ్ర- జలదంకి: ప్రభుత్వ పథకాల అమలులో కమ్మవారిపాలెం పంచాయతీ ఆదర్శంగా ఉందని జలదంకి ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. సర్పంచ్ తమ్మినేని సతీష్, అధికారులు, వాలంటీర్లు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. గురువారం కమ్మవారిపాలెం సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష పథకం సర్పంచ్ సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ పరిధిలో 89 శాతం సర్వే నిర్వహించారన్నారు. సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థలో వాలంటీర్ల పాత్ర కీలకమైందన్నారు. వాలంటీర్లు గౌరవ వేతనంతో ప్రజలకు సేవ చేస్తుంటే జనసేన అధినేత వాలంటీర్లపై అభి యోగాలు మోపడం మంచి పద్ధతి కాదన్నారు. జగనన్న సురక్షతో దాదాపు 90 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఎంపీడీవో, సర్పంచుల చేతుల మీదుగా పలు ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వీఆర్వో మణికంఠ, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికా రులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మనుబోలు రాజకీయాల్లో బ్రాండ్ గా నిలిచిన పచ్చిపాల

-ఉత్తర క్రియల్లో ప్రముఖులు

విశాలాంధ్ర -మనుబోలు: టిడిపి మనుబో లు మండల సీనియర్ నాయకులు పచ్చిపాల జయరామిరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో గురువారం మనుబోలు లోని వారి నివాసంలో ఉత్తర క్రియలు నిర్వహిం చారు. మాజీమంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని పచ్చిపాల జయరామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పార్టీలు కతీతంగా పచ్చిపాల జయరాంరెడ్డి చేసిన సేవలను మాజీ మంత్రి సోమిరెడ్డి కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి పట్ల సేవా భావం కలిగి నాయకుడు పచ్చిపాల రామిరెడ్డి అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆయన మృతి తీరని లోటు అని అన్నారు. పేదలు సమస్య అని తమ వద్దకు వెళితే వెంటనే ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేసే వారిని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. మనుబోలు మండలంలోని రాజకీయాల్లో పచ్చిపాల రామిరెడ్డి ప్రత్యేక బ్రాండ్ గా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలను ఆయన కుమారుడు పచ్చిపాల రామిరెడ్డి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి ,బొమ్మి సురేంద్ర, శ్రీనివాసులు నాయుడు ,సాని వెంకట రమణయ్య ,పొన్నూరు రామకృష్ణయ్య ,అడపాల శివకుమార్ రెడ్డి ,మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముసునూరు వారి పాలెం, పంటపాలెం సచివాలయాల్లో గురువారం జరిగింది. ముసునూరు వారి పాలెం లో జరిగిన కార్య్రక ్రమంలో ఎంపీపీ గంగవరపు సుగుణ, ఎంపీడీవో ప్రత్యూష, సర్పంచ్ మును కూరు జనార్దన్ రెడ్డి, పైనాపురం సర్పంచ్ దారా విజయ్ కుమార్, స్థానిక నాయకులు సుధీర్ రెడ్డి, నడవడి రమేష్ గౌడ్, సచివాలయ కన్వీనర్ పటాన్ సుభాన్ భాష, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్ గౌడ్ లు పాల్గొన్నారు. సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి లబ్ధిదారులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. పంటపాలెం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ ఆరోపక శ్రీనివాసులు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, ఉప సర్పంచ్ కిన్నెలపూడి బ్రహ్మానందం, సచివాలయ సిబ్బంది, పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మడమనూరు హైస్కూల్ విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక

విశాలాంధ్ర-మనుబోలు: మడమనూరు హైస్కూల్లో చదివే విద్యార్థినిలు టి మనోజ ,జ్యోత్స్న ప్రతిష్టాత్మకంగా త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. మీరు బాగాచదివి ఉన్నత శిఖరాలకు చేరాలని పాఠశాల హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు కోరారు .అంతేకాకుండా తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సహకారాలతో త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యామని అన్నారు. మరింత ఉన్నతమైన చదువులు చదివేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పాఠశాల వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు వీరిద్దరికీ కంగ్రాట్స్ చెప్పారు.

ఆమ్ఆద్మీ మండల కమిటీ ఎంపిక

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలులోని రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఆమ్ఆద్మీ మండల నూతన కార్యవర్గం ఎంపికను ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గుర్రం కొండసర్దార్ కార్యదర్శి అగినేని గణపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపికచేసిన నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు . అనంతరం సర్దార్ మాట్లాడుతూ మండలంలో పార్టీ పరిచయం క్రమశిక్షణ పార్టీ బలోపేతానికి "ప్రణాళికలు తయారు చేసుకోవడం వంటి అంశాలను కార్యవర్గానికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్ జనరల్ సెక్రటరీ మురళీకృష్ణ, ధరణికుమార్ నియోజకవర్గం ఇన్చార్జి పోలా వెంకటరమణ పాల్గొన్నారు.

ఉద్యోగంలో చేరిన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ఉద్యోగాలకు ఎంపికైన ఫైనల్ ఇయర్ విద్యార్థులు జి.అనీల్ కుమార్, పి.విష్ణువర్ధన్, కే.మల్లికార్జున, రోషిత, సుప్రియ, కరీముల్లా తమ పరీక్షలను పూర్తి చేసుకొని చెన్నై లోని ఈఓఎస్ గ్లోబ్ కంపెనీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి విద్యార్థులను అభినందించారు. ఉద్యోగంలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లు పరిష్కరించాలని, ఆల్ ఇండియా బీడీవర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దేవాషిష్ రాయ్ డిమాండ్ చేశారు. స్థానిక జెట్టి శేషారెడ్డి భవన్లో గురువారం రాష్ట్ర బీడీ అండ్ షిగర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. సదస్సుకు నెల్లూరు జిల్లా బీడీ యూనియన్ నాయకురాలు ఎస్ కె. రెహమాన్ బేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవాషిష్ రాయ్ మాట్లాడుతూ కార్మికులు చాలీచాలని కూలీలతో పని చేస్తున్నారని అన్నారు. దేశంలోనే మైనారిటీ వర్గాలవారు అత్యధిక సంఖ్యలో బీడీ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బీడీ తయారీ రంగంలో కార్మికుల జీవనం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో అత్యధిక సంఖ్యలో పనిచేస్తున్నారని తెలిపారు. వీరందరికీ నెలకు 26 రోజులు పని దినాలను కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్య లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. యూని యన్ రాష్ట్ర నాయకులు జీ. ఓబులు, చైతన్యలు మాట్లాడుతూ కార్మికుల కు గుర్తింపు కార్డు లను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం లాకే బుక్కును ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బీడీ యూనియన్ నాయకు రాలు రెహానా వేగం మాట్లాడుతూ కార్మికులకు పక్కా ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని, పిల్లల చదువులకు స్కాలర్షిప్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ నియామకం

నెల్లూరు జిల్లా బీడీ యూనియన్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్ కె.రెహనా బేగం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కె.గుల్జార్, ఎస్.కె. శంషాద్ మొత్తం 13 మంది కమిటీ సభ్యులతో నూతన నెల్లూరు జిల్లా బీడీ యూనియన్ను ఎన్నుకున్నారు.

సీఎం మదిలో మంచి ఆలోచన జగనన్న సురక్ష: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీఎం జగన్మోహన్ రెడ్డి మదిలో మెదిలిన మంచి ఆలోచన జగనన్న సురక్ష పథకమని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 18, 29 డివిజన్లలో కార్పొరేటర్లు అశోక్ కుమార్, డాక్టర్ సత్తార్ల ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరాలకు తగినట్లుగా సర్టిఫికెట్లు పొందడం అంత సులభమైన విషయం కాదని, దానికి పరిష్కారమే ఈ పథకం అని ప్రశంసించారు. దీనికోసం సచివాలయ సిబ్బంది, అధికారులు చాలా కష్టపడుతున్నారని అభినందించారు. వంద లాది మందికి ఒకేసారి సర్టిఫికెట్లు అందజేయడం సంతోష దాయకమని తెలిపారు. నాడు-నేడు పథకం కింద స్కూళ్ల ను బాగు చేసి, పేద విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో సౌకర్యాలు కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డి వల్ల ఎన్నో కుటుం బాలు బాగుపడు తున్నాయని కొనియాడారు. పిల్లల్ని బాగా చదివిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని పేర్కొ న్నారు. వైద్యం కోసం ఎక్కడికక్కడ ఆస్పత్రులను ఏర్పాటు చేసి, పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో సహాయ పడుతు న్నారని తెలిపారు. ఇవన్నీ గమనించక పాదయాత్ర పేరుతో ఎక్కడికక్కడ ఎవరో రాసిచ్చిన చీటీలు చదువుతూ టిడిపి నేత లోకేష్ విమర్శలు చేయడం అర్థరహితమని అభిప్రా యపడ్డారు. కలెక్టర్ హరి నారాయణన్, ప్రస్తుత కమిషన ర్ వికాస్ మర్మత్ చక్కగా పనిచేస్తున్నారని ప్రశం సించా రు. జగనన్న నవరత్నాలను మాత్రమే ప్రకటిం చినా, అంతకు మించి ప్రతినెలా ఒక సంక్షేమ కార్యక్రమా న్ని అమలు చేస్తూ ఎంతో సహాయ పడుతున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధి కోసం అడగగానే 60 నుంచి 70 కోట్ల రూపాయలు మంజూరు చేసి,రూరల్ అభివృద్ధికి తోడ్పడ్డారని సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్లు, సచివాల సిబ్బంది బాగా పని చేసి మరింత మంచి పేరు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, నెల్లూరు నగర కమిషనర్ వికాస్ మర్మత్, స్థానిక కార్పొరేటర్లు విజయ్ కుమార్, డాక్టర్ సత్తార్, కార్పొరేటర్లు అవినాష్, మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, మొబీనా, వైసీపీ నేతలు జీవీ ప్రసాద్, పాశం శ్రీనివాసులు, వంశీ, హరిబాబు యాదవ్, శివ సునీల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సూరిబాబు, సాయిరెడ్డి రామశివారెడ్డి, నరసింహారావు, జీవన్ ప్రసాద్, పాలకీర్తి రవి, రియాజ్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి ఎమ్మార్వో విమలా నంద బాబా పాల్గొన్నారు. వివిధ పనుల నిమిత్తం దరఖాస్తు చేసిన వారికి సర్టిఫికెట్లను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రదానం చేశారు.

జగనన్న సురక్షతో సంక్షేమ పథకాలు లబ్ధి

-ఇంటి ముంగిటికి అన్ని సర్టిఫికెట్లు
-వైసిపి రాష్ట్ర నాయకులు ఆవుల

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలోని జట్లకొండూరు గ్రామ పంచాయతీలోని అర్హులందరికీ జగనన్న సురక్ష తో సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతారని వైసిపి రాష్ట్ర నాయకులు, ఉపసర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ అన్నారు. మండలంలోని జట్ల కొండూరు గ్రామంలో తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ముంగిటకే పైసా ఖర్చు లేకుండా ఏ సర్టిఫికెట్లు కావాలన్నా అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం దళితులకు, బీసి లకు అండగా నిలచి వారి సంక్షే మానికి పెద్దపీట వేస్తుందన్నారు. పేదల అభ్యున్న తికి పాటుపడుతూ వారి కోసమే ఆలోచన చేస్తున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్రెడ్డి నీ శాశ్వత ముఖ్యమంత్రిగా ఎన్ను కోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని అలాగే మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని వచ్చే ఎన్నికలలో గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. తమకు అండగా నిలిచి తమ గ్రామం అభివృద్ధి కోసం పాటుపడుతున్న మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి గ్రామస్తులమంతా రుణపడి ఉంటా మన్నారు. కష్టపడి సర్టిఫికెట్ తయారు రూపొందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 1230 మంది సర్టి ఫికెట్లు కావాల్సి వుండగా అన్ని ఆధారాలు అందజేసిన 1144 మందికి ఆదాయ కుల ఫ్యామిలీ మెంబర్ వివిధ సర్టిఫికెట్లు అంద జేసామన్నారు. వీటిలో అత్యధికంగా 18 మందికి రైస్ కార్డులు అందజేశా మన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ వజ్రమ్మ, బండేప ల్లి గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటరమణయ్య లు ఇచ్చే శారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగమ్మ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,తహసిల్దార్ శివకృష్ణయ్య, ఈవో పి ఆర్ డి ప్రసాదు, ఏపిఎం వనజాక్షి, ఏవో రవికుమార్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు సునీల్, చెక్కరి రజియా, నజీర్ ,సుమన ,వెల్ఫేర్ అసిస్టెంట్లు సౌజన్య, తిరుమల కుమార్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ ,వీఆర్వో లు అఖిల్, సీనమ్మ ,భగవాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్ కుమార్, వీపీఏలు తేజస్విని, అమూల్య మహిళా పోలీసులు ఉమా పవిత్ర, శరణ్య ,ఏఎన్ఎం రజిత ,ఎం ఎల్ హెచ్ పి సుప్రియ, ఆశ వాలంటీర్ లు ప్రమీలమ్మ ,చంద్రమ్మ, వీఆర్ఏ ప్రతాప్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురంసెంటర్ లో జగనన్న సురక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని సత్యనారాయణ పురం సెంటర్ లో 5,6వ డివిజన్‌లకు సంబంధించి నగర శాసన సభ్యులు డాక్టర్ పి.అనీల్ కుమార్ జగనన్న సురక్షకార్యక్రమాన్ని ప్రారం భించి ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను అందజేశారు. ధృవీ కరణ పత్రాల కోసం నెలల తరబడి తిరగకుండా తక్షణమే అందించే కార్యక్రమమే జగన న్న సురక్ష అని, నగర నియోజకవర్గంలోనే దాదాపు 20 వేలు పైచిలుకు ధృవీకరణ పత్రాలు అందిస్తామన్నారు. ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

శాస్త్ర విజ్ఞానాన్ని అపహాస్యం చేస్తున్నారు
-హేతువాద సంఘం నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: విజ్ఞాన శాస్త్రాన్ని అపహాస్యం చేస్తున్నారని హేతు వాద సంఘం నాయకులు ఎన్.వెంకటసుబ్బయ్య, రాచపాలెం రఘు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ఒక పక్క సైన్సు అమితంగా అభివృద్ధి చెందుతూ ఉందని తెలిపారు. ఇతరగ్రహాలలో కాపురం పెట్టేందుకు మానవుడు ఉరకలు వేస్తున్నారని తెలిపారు. రాకెట్ తయారుచేసి పైకిపంపే ఇస్రో చైర్మన్ ప్రతి ప్రయోగానికి ముందు చెంగాళమ్మకు, తిరపతి వెంకన్నకు దణ్ణంపెట్టి ప్రయోగం విజయవంతం చెయ్యమని మొక్కటం చాలా అవమానకరమని తెలిపారు. ఇటువంటి విధానాలు శాస్త్ర విజ్ఞానాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. ప్రయోగించబోయే చంద్రయాన్ 3 కొరకు ఇస్రో చైర్మన్ నిన్న రాకెట్ నమూనాను తిరపతి , చెంగాళమ్మ గుళ్లకు తీసుకెళ్లి రేపటి మా ప్రయోగం విజయవంతం కావాలని దణ్ణం పెట్టుకోవటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఇస్రో సంస్థమీద నమ్మకములేని ఇస్రో చైర్మన్ ఆపదవికి అనర్హుడు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూఢ నమ్మకాలను పెంచేవిధంగా ఉండే కార్యక్రమా లను ఆయన మానుకోవాలని హేతువాద సంఘం కోరింది.

కలువాయి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కలువాయి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట్రిబుల్ ఐటీ కళాశాల ప్రవేశాలలో కలువాయి బివిఎన్ ఆర్ జడ్పీహెచ్ఎస్ ప్లస్ కలువాయ విద్యార్థులైన ఎస్ లక్ష్మి సాహితీ . కే మణి చందన, సాకేత్ కృష్ణ .ధనుష్ , హారిక ఎంపిక య్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యా యులు, అబ్బాస్ అలీ, సహ ఉపాధ్యాయుడు చల్ల మల్లికార్జున్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సిఆర్పి మహేష్ పాఠశాల సిబ్బంది ఆ విద్యార్థులకు శుభాశీస్సులు, అభినందనలు తెలిపారు. వెపినాపి ఉన్నత పాఠశాల నందు ఎంపికైన విద్యార్థిని కె.శ్రీయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జనార్దన్ రెడ్డి సిఆర్పి పెంచలయ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థులకు శుభాశీస్సులు, అభినందనలు తెలిపారు.

ట్రిపుల్ ఐటీ కి నూజివీడు కు ఎంపిక

విశాలాంధ్ర- కందుకూర్ రూరల్: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మాచవరం కందుకూరు మండలం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో 2022-2023 సంవత్సరం పదవ తరగతి లో మంచి సుంకర మహంతి నారాయణ (567) మార్కులు సాధించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ట్రిబుల్ ఐటీ సీటు సాధించారు. కొరిసపాటి జశ్విత (567) ట్రిపుల్ ఐటీలు సీటు పొందారు. లింగారెడ్డి లాలిత్య (565) ట్రిపుల్ ఐటీలు సీట్ సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీట్లు ఎంపిక అవడంతో వారిని పాఠశాల హెడ్మాస్టర్ జి మాల్యాద్రి , స్టాఫ్ అభినందించారు.

దేవసహాయం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన కాకర్ల

విశాలాంధ్ర -పరికుంటపాడు: మండ లం లోని కాకొల్లువారి పల్లె గ్రామా నికి చెందిన ఓబులాపురం దేవసహాయం పెద్దకర్మ ఆదరణ కూడిక కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజా నిర్మాణాన్ని ఆపే వరకు రాజీలేని పోరాటం
అఖిలపక్ష నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కార్పొరేషన్ పరిధి లో నిర్మించబోతున్న టోల్ గెట్ నిర్మాణాన్ని అడ్డుకుంటా మని సీపీఐ, సీపీఎం, టీడీపీ, జనసేన నాయ కులు హెచ్చ రించారు. అఖిల పక్ష పార్టీ నాయకులు సంతపే ట సీపీఐ కార్యాలయంలో ప్రజా సంఘాలతో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సమా వేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగర మేయర్ పొట్లూరు స్రవంతి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, సీపీఎం నాకులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో నిర్మించబోతున్న టోల్ గేట్ నిర్మాణాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆపివేయాలని, టోల్ గేట్ నిర్మాణం జరిగితే నెల్లూరు నగర ప్రజలకు చాలా నష్టం కలుగుతుందని, ట్రాఫిక్ మొత్తం నగరంలోకి ప్రవేశించి ట్రాఫిక్ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నెల్లూరులో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమత మవుతున్నారన్నారు. టోల్ గేట్ నిర్మాణం జరిగితే పెద్ద పెద్ద వాహనాలు నగరంలోకి ప్రవేశిస్తాయని, ఫలితంగా రోడ్లు ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. యాక్సిడెంట్ అయ్యే అవకాశం కూడా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా టోల్గేట్ నిర్మిస్తున్నారు. ప్రతి 60 కిలోమీటర్లకి ఒక టోల్ గేట్ ఉండాలి తప్ప ఐదు, పది కిలోమీటర్ల కి టోల్ గేట్లు ఉండకూడదని, ఈ టోల్ గేట్ నిర్మాణ పనులు ఆపడానికి రౌండ్ టేబుల్ సమావేశంలో పోరాట కమిటీని ఏర్పా టు చేశారు. ఈ కమిటీకి కన్వీనర్ గా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సీపీఐ నాయకులు అరిగె ల నాగేంద్ర సాయి, సయ్యద్ సిరాజ్, షానవాజ్, రామరాజు, మున్నా, ఆది నారాయణ, నాగేంద్ర, కే ఆంజనేయు లు జనసేన నాయకులు సుతేష్, ఆలియా, సౌమ్య, ముస్లిం ఫెడరేషన్ నాయకులు జియా ఐఎఫ్‌టియు నాయకులు, రాంబాబు, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ టోల్ ప్లాజా నిర్మాణాన్ని ఆపే వరకు రాజీలేని పోరాటం చేస్తామని, దీనిపై పెద్ద ఎత్తున టోల్ ప్లాజా నిర్మాణం వల్ల జరుగుతున్న నష్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కూడా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సేవలు అందించడం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం కొడవలూరు మండలంలోని గండవరం గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు అందిస్తున్న సర్టిఫికెట్ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టరు కోవూరు మండలంలోని వేగూరు గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ పథకాలకు దూరం కా కూడదని, చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్య మన్నారు. సచివాలయం పరిధిలో 11 రకాల సర్టిఫికెట్లను ఎటువంటి రుసుము లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. వేగూరు సచివాలయంలో 900 సర్వీస్ లను ప్రజలకు అందజేసినట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ ఇందుకూరు పేట మండలంలోని సోమ రాజు పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీ లించారు. లబ్ధిదారులకు అందించిన సర్టిఫికెట్ల వివ రాలు సచివాలయ సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు.

జగనన్న సురక్షలో ఉచిత ధ్రువీకరణ పత్రాలు పొందండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందిం చేందుకు రాష్ట్ర ప్రభు త్వం రూపొందించిన "జగనన్న సురక్ష" పథకంతో అర్హులం దరికీ సంక్షేమం సాధ్యమని, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలోని 18, 29వ డివిజనుల్లోని హరనాథపురం, మహాత్మా గాంధీ నగర్ ప్రాంతాలలోని సచివాలయాలు, నగర నియోజకవర్గం పరిధిలోని 5, 6, 45, 46 డివిజనుల్లోని సచివాల యాల్లో గురువారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగం గా కమిషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారం గా లబ్దిదారులకు వివిధ ధ్రువపత్రాలు అందచేశారు. జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రా లలో ఆధార్ అప్డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచి వాలయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్ ల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం 11 సేవలను అందిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికె ట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీ కరణ పత్రం, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి పన్ను పేరు మార్పు చేర్పులు, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు, చేర్పు లాంటి సేవలను అందించామని కమిషనర్ వివరిం చారు. ఈ కార్యక్ర మాల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర నియోజకవర్గ శాసన సభ్యులు పొలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, స్థానిక డివిజనుల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, అదనపు కమిషనర్, టి.పి.ఆర్.ఓ, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శు లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు శ్రీరామ రక్ష: జడ్‌పిటిసి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు శ్రీరామ రక్ష అని జడ్‌పిటిసి ఇంటూరి భారతి అన్నారు. గురువా రం మండలంలోని శాఖవరం, నూకవ రం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మా ట్లా డుతూ జగనన్న సురక్ష పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందనివారికి అవసరమైన 11 రకాల సర్టిఫి కెట్ లను జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభు త్వం ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తూనే మరొకవైపు అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. పేదలకు మేలు చేయడం కోసం నవ రత్నా లు పథకాలను 100శాతం అమలుచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మనమందరం కలిసి కట్టుగా 2024 లో ముఖ్య మంత్రి చేసిగా ఆశీర్వదించి రాష్ట్రఅభివృద్ధికి సహకరించాలని కోరా రు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీ అహ్మద్, తహశీ ల్దార్ సుందరమ్మ, శాఖవరం సర్పంచ్ గద్దం భవాని, ఎంపీటీసీ వడ్లమూడి జయమ్మ, ఉపసర్పంచ్ ఆవుల లక్ష్మమ్మ, నూకవరం సర్పంచ్ దాచర్ల శాంతమ్మ, మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్,డీటీ హుస్సేన్, ఈఓపీఆర్డీ సుమంత్, జేసిఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండల మీడి యా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,నవులూరి హజ రత్తయ్య, వడ్లమూడి రమేష్,రూపినేని వెంకటేశ్వర్లు,గద్దం మాధవ రావు, నత్తా బాబూరావు, సాదం రామయ్య, సచివాలయ కన్వీనర్లు గద్దం శివరా మయ్య, దాచర్ల వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, గృహసారథులు, వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తహశీల్దారును కలసిన వైసీపీ నేత సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర- మనుబో లు: మనుబోలు మండలంలోని గురువింద పూడి గ్రామ వైసీపీ నాయకులు కను పూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మన్నెమాల సుధీర్ రెడ్డి గురువారం తహశీల్దార్ శివకృష్ణయ్య ను మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ శివకృష్ణయ్య ను సుధీర్ రెడ్డి కలుసుకుని ముందు బొకే ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. కొత్తగా వచ్చిన వారిని ఇలా కలుసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంద ర్భంగా సుధీర్ రెడ్డి తహశీల్దార్ శివకృష్ణయ్య తో కొద్ది సేపు చర్చించారు. మండలంలో మంచిగా రెవెన్యూ సేవలు అందించి తమ ప్రభుత్వానికి తమ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

వైసీపీ నాయకుల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దు లమడుగు తెలుగు గంగా అతిథి గృహంలో వెంకటగిరిలో ఈనెల 21వ తేది జరిగే ముఖ్యమం త్రి బహిరంగ సభకు సంబంధించిన సమీక్ష సమావేశంను రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల నాయకులకు, కార్యకర్తలకు గురువారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం రాపూరు మండల ప్రముఖులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యులైన పాపకన్ను బాబాయి అబ్బాయి లైన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ పాపకన్ను మధుసూ ధన రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి అద్వర్యాన జరిగిన సమీ క్షా సమావేశం నకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్ కు మార్ రెడ్డి విచ్చేశారు. రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి మేరిగ మురళీధర్, రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మా ట్లాడుతూ ప్రతి మండలంలోని నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి ఈ నెల 21వతేది వెంకటగిరిలో జరిగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభను జయ ప్ర దం చేయాలని, ప్రతిపక్షాలు, వాలంటీర్ల వ్యవస్థపై చేస్తున్న విమర్శలపై సమావేశం లో మాటా డారు. అనంత రం రాపూరు మండల ఎంపిపి ఉపాధ్యక్షులు 1 పదవి కి గురువారం ఏకగ్రీవం ఎన్నికైన సిద్దవరం ఎంపిటిసి పొలంరెడ్డి పెంచలరెడ్డి నూతనంగా వైస్ ఎంపీపీ గా ఎన్నికైన పెంచలరెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల నాయకులు బత్తిన పట్టాభి రామిరెడ్డి, శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, మండల ఎఎంసి వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు, మండల ప్రజాపరిషత్, చైర్మన్ కుమ్మరిగుంట ప్రసన్నా, వైస్ చైర్మన్ పెంచలరెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, తెగచర్ల బొడ్డు మధు రెడ్డి, కొండయ్య, కేతు సుబ్బా రెడ్డి గోపాల్ రెడ్డి, బొమ్మి రెడ్డి రమ ణారెడ్డి, ఇసుళ్ళ సూర్యప్రకాష్, సమయం ప్రసాద్, రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయిబాబా సన్నిధిలో దారపనేని

విశాలాంధ్ర- వరికుంటపాడు: శోభాకృత్ నామ సంవత్సరం ఆషాఢమాసం గ్రీష్మ రుతువు ఉత్తరాయణం మతత్రయ ఏకాదశి సందర్భాన్ని పురస్కరిం చుకుని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ గురువారం షిరిడి సాయినాధుడిని దర్శిం చు కున్నారు. సాయి బాబా దర్శనం వల్ల శ్రద్ధ, సబూరి లభిస్తాయని, పుణ్య ఫలాలకు మార్గం సుగమం అవుతుందని, బాబా హారతి వల్ల దోషాలు తొలగిపోయి దేహానికి స్వచ్ఛమైన, నిర్మలమైన కాంతి ఉత్పన్నమవుతుందని ప్రతి ఒక్కరూ గురువారం బాబా దర్శనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు.

సీపీఐ సీనియర్ నేత కన్నుమూత

విశాలాంధ్ర-ముత్తుకూరు: సీపీఐ సీనియర్ నాయకుడు నెల్లూరు సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో బుధవారం రాత్రి ఇంటి వద్దనే మరణించారు. సుధాకర్ రెడ్డి మండలంలో సుమారు 40 ఏళ్లుగా కమ్యూ నిస్టు పార్టీతో సంబం ధా లు కలిగి పార్టీలు అనేక పదవులను మండల స్థాయిలో నిర్వహిం చడమే కాకుండా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్య క్షులుగా కూడా పనిచేస్తు న్నారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఇంటివద్దే ఉంటున్నారు. గురువారం ముత్తుకూ రు బీసీ కాలనీలోని తన నివాసానికి సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు రామరాజు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ షేక్ షా నువాజ్, సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి కొమారి నందయ్య, పార్టీ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, పార్టీ మండల స్థాయి నాయకులు బూదురు కృష్ణమోహన్, కాకి వెంకట శేషయ్య, బద్రి వెంకటేశ్వర్లు, పోలూరు సంపత్ కుమార్, చెరుకుమూడి వెంకట రమణయ్య, తుంగ మల్లికార్జున రావు, దర్శికొండ సంజీవరావులు ఆయన మృతదేహంపై పార్టీ జెండాను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుం బ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండుబాటులో ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

బీసీ భవన్ వెంటనే పూర్తి చేయాలని బీసీ విద్యార్థి సంఘం వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దశాబ్దాల కాలం నుంచి కలగా ఉన్న బీసీ భవన్ వెంటనే పూర్తి చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్ అధ్వర్యంలో పార్లమెం ట్ సభ్యులు , వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో కొండయపాలెంలోని బీసీ భవన్ గత ప్రభుత్వంలో శంకుస్థాపనలకే పరిమితమైంది. ఈ బీసీ భవన్ 138 బీసీ కులాల కలగా మిగిలిపోయింది. వెనుక బడిన తరగతులు వారు వాళ్ల స్థితిగతులు వారి బాగోగులు చర్చించుకునేందుకు జిల్లాలో బీసీ భవన్ లేకపోవడం చాలా ఇబ్బందికర పరిస్థితి ఏర్ప డింది. అత్యధికంగా వెనుకబడిన మోస్ట్ బ్యాక్ క్వాడ్ క్లాసెస్ వారు పెళ్లిళ్లు ఫంక్షన్లు చేసుకోవాలన్న లేదా ఇతర సంఘం మీటింగ్ పెట్టుకునేందుకు వీలుగా ఈ బీసీ భవన్ అందరికీ అనువుగా ఉంటుందని దశాబ్దాల కాలం నాటి బీసీలకు బీసీభవన్ త్వరగా కంప్లీ ట్ చేసి బీసీల చిరకాల కోరికను తమ ద్వారా నెరవేరు తుం దని భావిస్తున్నామని బీసీ భవనం మీ హయాం లోనే కంప్లీట్ చేయాలని బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎంపీకి విన్న వించారు. బీసీలు తమను ఎల్లప్పు డూ వెన్నంటే వుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, చంద్ర శేఖర్ యదవ్, విద్యార్థి నాయకులు సాయి, ప్రవీణ్ , రవి కుమార్, వెంకటేష్, చరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర-రాపూరు:విద్యార్థులు ప్రారంభం నుండి క్రమశిక్షణతో ఇష్ట పడి చదవాలని రాపూరు మండలం వైసీపీ మైనార్టీ విభాగం నాయకులు సయ్యద్ షఫీ పేర్కొన్నారు. గురువారం రాపూరు మండలం లోని సిద్దవరం గ్రామంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాపూ రు మండల మైనార్టీ విభాగం వైసీపీ నాయకులు షఫీ నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, ఎరేజర్ లను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠ శాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమై న విద్యను అందిస్తూ కార్పొరేట్ స్థాయి విద్య కంటే ఎక్కువగానే బోధిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుని సయ్యద్ షకిల ఉపాధ్యాయులు ఎస్.కె.యం. గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు.

పెంచలరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు-1 ఎ న్నిక గురువారం ప్రత్యేక ఎన్నికల అధికారి తిరుపతయ్య సమక్షంలో స్థానిక సమస్థల ఉమ్మ డి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మే రీగ మురళి ఆధ్వర్యం లో మొ త్తం 12 మంది ఎంపీటీసీలు ఉం డగా 11 మంది హాజరయ్యారు పోలంరెడ్డి పెంచల్ రెడ్డిని 10 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి తిరు పతయ్య ఎంపీటీసీలు, అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి మండల ఉపాధ్యక్షులు-1 బాధ్యతలు ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ సమక్షంలో అధికారి పత్రాన్ని అందించారు. ఏకగ్రీవం గా ఎన్నికైన పోలంరెడ్డి పెంచల రెడ్డి కి అభినందన వెల్లువలతో ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా మండల ప్రము ఖులు పాపకన్ను బాబా యి అబ్బాయిలైన పాప కన్ను మధుసూదన రెడ్డి, అబ్బాయి పాప కన్ను దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన దేవస్థాన పాలక వర్గ మాజీ చెర్మన్ నెల్లూ రు రవీందర్ రెడ్డి,శ్రీకి రెడీ రాఘ వరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో శాలువా లతో, అభినందనలు తెలిపారు.

వృద్ధురాలు అదృశ్యం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని కొమ్మలపూడి గ్రామానికి చెందిన ఉడతా శ్రీదేవమ్మ(80) అదృశ్యమైంది. ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం నెల్లూరు అని చెప్పి బయలుదేరింది. హైవే లో పల్లె వెలుగు బస్సు ఎక్కి నెల్లూరుకి ప్రయాణమైంది. అప్పటినుండి ఇప్పటివరకు శ్రీదేవమ్మ ఎక్కడికి వెళ్లింది తెలియక కొడుకులు కూతుర్లు ఆందోళన చెందుతున్నారు. బంధువులు చుట్టాలు ఇళ్లల్లో గాలించారు. కూతురు బుజ్జమ్మ గురువారం మనుబోలు పోలీస్ స్టేషన్కు వచ్చి తన తల్లి సోమవారం నుండి కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది.

కలుగొళ్ళమ్మ వారికి సారేతో ఊరేగింపు

విశాలాంధ్ర - కావలి: ఆషాఢ మాసం సందర్భంగా పట్టణ మహిళల ఆధ్వర్యంలో గురువారం శ్రీ కలుగొళ్ళమ్మ వారికి సారేతో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక అయిదు లాంతర్ల సెంటరు నుండి ఊరేగింపు బయలు దేరింది. అమ్మవారి దేవస్థానము నకు వెళ్ళే దారిలో శ్రీ పోలేరమ్మ, గంగమ్మలను మహిళలు దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి దేవస్థానం చేరుకొని సారెను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

కొబ్బరి బోండాల వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ పనులకు రోడ్డు మార్జిన్ వ్యాపారులు సహకరించాలని, తాగేసిన కొబ్బరి బొండాలను రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా అన్నమయ్య కూడలి నుంచి ఇస్కాన్ సిటీ, వనంతోపు, ఉమ్మారెడ్డి గుంట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ గురువారం పర్యవేక్షిం చారు. మినీ బైపాస్ ప్రాంతంలో కొబ్బరి బోండాలు అమ్ముతున్న రోడ్డు మార్జిన్ వ్యాపారులతో కమిషనర్ మాట్లాడుతూ తాగి పడేసిన టెంకాయలను రీసైక్లింగ్ చేయకుంటే వర్షపు నీరు చేరి ప్రాణాంతకమైన దోమల ఎదుగుదలకు దోహదమవుతాయని తెలిపారు. టెంకాయల వ్యర్థాలను నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా డంప్ చేయవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరిం చారు. అనంతరం డివిజను పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరు గైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కమిషనర్ సూచించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమనించిన కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి అక్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని కమిషనర్ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని సూచించారు. ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్ బిన్ లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వహకునికి జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరిం చారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచి వాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో నగర పాలక సంస్థ సూపరువైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఆరుగురు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి లోని స్థానిక మోడల్ స్కూల్ లో ఇటీవల జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ లో పాసై అత్యధిక మార్కులు సాధించిన 6 మంది విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరం ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ. శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి. సుహాసిని, ఎన్. జ్ఞానేశ్వర రెడ్డి, ఎం. మౌనిక నూజివీడు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కాగా సి హెచ్. మహాలక్ష్మి , బి. విష్ణు వర్ధన్, ఎం. లక్ష్మి భార్గవి ఇడుపుల పాయి ట్రిపుల్ ఐటి కి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. కలిగిరి మండలానికి ఆరు ట్రిపుల్ ఐటీ సీట్లు మోడల్ స్కూల్ విద్యార్థులకు రావడం గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు.ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు ,అభినందనలు తెలిపారు.

చదువు సమాజంలో ఉన్నతికి తీసుకు వెళుతుంది: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చదువు సమాజం లో ఎంతో ఉన్నతికి తీసుకు వెళుతుందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 22వ డివిజన్లో బుధవారం కోటి ఆరు లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ ప్రైమరీ అర్బన్ హెల్త్ క్లినిక్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభిం చారు. 26 లక్షలతో నిర్మించిన ఒక రోడ్డును ప్రారంభిం చారు. అనంతరం 80 లక్షలతో నిర్మించ దలచిన రోడ్లకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రెండు కోట్ల 12 లక్షల నిధులతో చేపట్టిన పలు కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం 22వ డివిజన్ లో వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటైన బహి రంగ సభలో మాట్లాడుతూ కుటుంబంలో ఒక అబ్బాయి చదువు కుంటే ఆ కుటుంబమే బాగుపడు తుందని, అందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడే విధంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక వైద్యశాలలను ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటున్నారని కొనియాడారు. నెల్లూరు రూరల్లో 6 ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాటు చేసుకున్నామని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో రౌడీ యిజాన్ని అరి కడతామని తెలిపారు. రౌడీయిజం తో రాజకీయాల్లో నెగ్గాలను కోవడం ఒక భ్రమ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. నెల్లూరు వాసులు శాంతి పరులని, రౌడీయి జాన్ని కోరుకోరని తెలిపారు. పాద యాత్ర లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదని టిడిపి నేత లోకేష్ కు హితవు పలికారు. గతంలో పాదయాత్రలు చేసిన వారు ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి మేలు కోసం ప్రయత్నించారని గుర్తు చేశారు. అయితే ఇందుకు భిన్నంగా, ఎవరో ఇచ్చిన కాగితాలను తీసుకొని స్థానిక ఎమ్మెల్యేలను ఇష్టరీతిన విమర్శించడం సరికాదన్నారు. తక్కువ జీతంతో మంచి సేవలు అందిస్తున్న వాలంటీర్లను పవన్ కళ్యాణ్ విచక్షణారహితంగా తిట్టడం మంచి పని కాదని పేర్కొన్నారు. పాతికేళ్ల కిందట రాజకీయాల్లోకి వచ్చిన తాను ఏనాడు ఎవర్ని విమర్శించలేదని గుర్తు చేశారు. కేవలం అభివృద్ధి మీదనే దృష్టి పెట్టి, దానికోసమే కృషి చేస్తు న్నానని ప్రస్తావించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న స్థానిక కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డిని ఆశీర్వదిం చాలని కోరా రు. విజయ భాస్కర్ రెడ్డి ఆర్థిక సహా యంతో ఏర్పాటు చేసిన మూడు చక్రాల సైకిల్ ను ఎంపీ ఆదాల ఒకరికి అందజేశారు. ఈ కార్యక్ర మానికి వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మాల్లో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయ భాస్కర్‌రెడ్డి, మోయిళ్ల గౌరీ, ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున యాదవ్, మొబీన, వైసీపీ నేతలు కోటేశ్వర రెడ్డి, పెంచల్ రెడ్డి, సుబ్బారెడ్డి, శివ రామిరెడ్డి, పుల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సలీం, మేఘనాథ్, నరేంద్ర రెడ్డి, ఏసు నాయుడు, హరిబాబు యాదవ్, సూరిబాబు, శివ సునీల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల కీర్తి రవి, జీవన్ ప్రసాద్, సురేష్ రెడ్డి, హజారుద్దీన్, షబ్బీర్ భాష, జెడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

మదరసాలకు ప్రభుత్వం నిధులను కేటాయించాలి: జనసేన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మదరస విద్యా సంస్థల నిర్వహణకు ప్రభుత్వం నిధులను కేటాయించాలని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోరారు. నగరంలోని పలు మదర సాలకు గురువారం ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడు తూ మాతృభాష విద్యను బోధించే మదరసాలకు వైసీపీ ప్రభుత్వం నిధులను కేటాయించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మదరసాలకు అవస రమైన నిర్వహణ ఖర్చు ఇవ్వడం లేదని, నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారని తెలిపారు. మదరసాలో విద్యను అభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యపై తనకు విన్నవించారని తెలిపారు. అలాగే మదరసా విద్యా సంస్థలను రెన్యువల్ చేయకపోవడం, వాటి నిర్వహణకు అవసరమైన నిధులు సమకూర్చక పోవటం దారుణ మన్నారు. సుమారు నగరంలో 300 మంది పైగా మదరసాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. 2007లో గవర్నమెంట్ సర్వ శిక్ష అభియాన్ నుంచి సొసైటీ అనుమతులు పొంది నిర్వహిస్తున్నరని తెలిపారు. ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడంలో, ఆ విద్యాసంస్థల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. పలు మదరసాలలో నిర్వాహకులు వాళ్ల ఖర్చుతోనే, నిర్వహణ నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్వహణ ఖర్చు నిధులను తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం అధికంగా నిధులను కేటాయించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం, ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు అన్ని సామాజిక వర్గ ప్రజలు అభివృద్ధి చెందే విధంగా పరిపాలన సాగాలంటే, జనసేన ప్రభుత్వం అధికారం లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మదరసా విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.